వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 7 ఆగష్టు 2025

# సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిద్దాం, క్యూబాకు అండగా నిలబడదాం

## సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఆగస్టు-06వాయిస్ టుడే: సిఐటియు క్యూబా సంఘీభావ కరపత్రాన్ని బుధవారం సుల్తానాబాద్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ అడుగడుగునా నిర్బంధాన్ని ప్రయోగిస్తూ, క్యూబాను ఆర్థిక దిగ్బంధనంలోకి నెట్టిన అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, క్యూబాకు సంఘీభావంగా ఆగస్టు రెండు నుంచి పది వరకు జరిగే సంఘీభావ కార్యక్రమాల్లో జిల్లాలోని అన్ని రంగాల ఉద్యోగ, కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఆగస్టు ఏడున క్యూబా ప్రజలకు సంఘీభావం నిధి అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. క్యూబా దేశం పై అమెరికా విధిస్తున్న ఆంక్షలు ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి చేసిన ముప్పై ఒకటి తీర్మానాలను అమెరికా తిరస్కరించింది, క్యూబా వ్యతిరేక శక్తులకు, టెర్రరిస్టులకు మిలియన్ డాలర్లను ఖర్చు చేస్తూ క్యూబాను అస్థిరపరిచేందుకు అమెరికా గత ఆరవై సంవత్సరాలుగా నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నది, వీటికి అదనంగా దొంగే దొంగ అని అరిచినట్లు క్యూబా పై ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే దేశంగా ముద్ర వేసి, ఆంక్షలు మరింత పెంచి, క్యూబాను లొంగ తీసుకోవాలని చూస్తున్నదని, సామ్రాజ్యవాద అమెరికా విధిస్తున్న దిగ్బంధనం వల్ల విద్యుత్తు ఉత్పత్తిలో పంపిణీలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్తు లేకుండానే చీకటిలోనే క్యూబా ప్రజలు మగ్గుతున్నారని, విద్యుత్తు సరఫరా లేక పరిశ్రమలు నడపగలిగే స్థితిలో లేనందున ఉత్పత్తి చేయలేని పరిస్థితిలో ఉన్నది క్యూబా దేశం,మరోవైపు మందుల తయారీకి అవసరమైన ముడి సరుకులు కొరత వల్ల అవసరమైన మందులు ఉత్పత్తి చేయలేకపోతున్నారు. ఫలితంగా ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతున్నదని, ఆహారం, ఇంధనం, ముడి సరుకులు తదితరం అనేకం క్యూబాకు అందకుండా ఆర్థిక దిగ్బంధనాన్ని విధిస్తున్నా రాన్నారు. అంతేకాకుండా క్యూబా పై వ్యాపార ఆంక్షలు, ట్రావెల్ ఆంక్షలు, ఆర్థిక ఆంక్షలు, పెట్టుబడుల ఆంక్షలు విధించి ఇతర దేశాల నుండి సహాయం పొందకుండా వీలులేని పరిస్థితిని అమెరికా సృష్టిస్తున్నది.ఈ నేపథ్యంలో సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో భాగంగా క్యూబాకు సంఘీభావంగా ఆగస్టు పది వరకు జరిగే క్యాంపెయిన్ లో పెద్దపల్లి జిల్లాలోని కార్మిక వర్గం పాల్గొని క్యూబాకు సంఘీభావం, క్యూబా సంఘీభావ నిధికి విరాళాలు ఇచ్చి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు సుల్తానాబాద్ మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య, రైస్ మిల్ గుమస్తాల యూనియన్ అధ్యక్షులు మాతంగి రాజమల్లు, రవీందర్, ఎల్లయ్య,సంజీమ్,శంకర్, రమేష్, మల్లేష్ , నరేష్, స్వామి,రాజు,మొండయ్య, యాదగిరి, మహేందర్, రాజేశం, ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## పరారీలో ఉన్న నిందితుడి అరెస్ట్



రామకృష్ణాపూర్ ఆగస్టు 6 (వాయిస్ టుడే): హత్యాయత్నం కేసులో గత కొన్ని రోజులుగా పరారీలో ఉన్న నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పట్టణ ఎస్సై జి రాజశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో గత నెలలో సంతోష్ అనే వ్యక్తి పై కత్తితో, కర్రలతో దాడి చేసిన కేసులో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి వారిని రిమాండ్ కు తరలించడం జరిగిందని, అట్టి కేసులో పరారీలో ఉన్న గద్దె రాగడి కి చెందిన బొల్లం అంజిని పట్టుకొని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్సై తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 6: తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి.వేణు గోపాల్ తో కలిసి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన అనంతరం ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని రాష్ట్ర పండుగ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆయన చిత్రపట్టానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్య మంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు.

## బొల్లోజు అయోధ్య చారి మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది: మంత్రి తుమ్మల



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 6: సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు బొల్లోజు అయోధ్య చారి బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని తుమ్మల అన్నారు.పినపాక నియోజకవర్గం ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అయోధ్య చేసిన సేవలు మరువలేనివి వారి మృతి సిపిఐ పార్టీకి బడుగు బలహీన వర్గాల ప్రజలకు తీరని లోటు నాలుగు దశాబ్దాల పాటు ప్రజాహక్కుల కొరకు అలుపెరగని పోరాటాలు చేసిన అయోధ్యగారు ఇక లేరు అన్న విషయం చాలా బాధాకరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను.





## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఆగస్టు-06వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కమిషనర్ తిప్పరాజు రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా పేరు పొందారని బహుభాషా కోవిదుడు తెలుగు ఇంగ్లీషు హిందీ భాషలలో మంచి పట్టున్న వ్యక్తి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని ఆ జన్మ బ్రహ్మచారిగా జీవించారని జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని, తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ ఉద్యమంలో ముఖ్యమైన పాత్ర పోషించారని, ప్రొఫెసర్ జయశంకర్ అందరికీ ఆదర్శప్రాయమైన గొప్ప వ్యక్తి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్ వార్డు ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..





## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

### తెలంగాణ భావజాల వ్యాప్తికి తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు!

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఆగస్టు06వాయిస్ టుడే: తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా, ఉద్యమమే ఊపిరిగా జీవించిన తెలంగాణ ఉద్యమ, చుక్కాని ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నెహ్రూ విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ భావజాలవ్యాప్తికే తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకరని, తెలంగాణ మలిదశ ఉద్యమ రథసారథి కేసీఆర్ కు అనునిత్యం అండగా ఉంటూ, తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సాకారం చేసేందుకు కడదాక పోరాడిన ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలుగుతున్న నేటి తరుణంలో తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడటానికి జయశంకర్ ఉద్యమ స్ఫూర్తిని, సిద్ధాంతాలను భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకత ఇప్పుడు ఎంతగానో ఉందని, దీనికి తెలంగాణవాదులందరూ కంకణబద్ధులై ఉండాలన్నారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక ఆచార్య జయశంకర్

### ప్రధానోపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్

హుజూర్‌నగర్ ఆగస్ట్ 6( వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర సాధనే తన ఊపిరిగా నీళ్లు,నిధులు, నియామకాల కోసం అలుపెరుగని పోరాటం చేసిన ధీశాలి ఆచార్య జయశంకర్ అని ప్రధానోపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్ కొనియాడారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



## కేజీబీవీ మోడల్ స్కూల్‌లను తనిఖీ చేసిన విద్యాశాఖ ప్రత్యేక అధికారి దుర్గ ప్రసాద్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 6: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ , మెడల్ పాఠశాల ల ను ప్రత్యేక అధికారి దుర్గ ప్రసాద్ సందర్శించారు ఈ సందర్భంగా వంటగది పరిసరాలు పరిశీలించారు అనంతరం తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల అభ్యాసన కృత్యాలను అడిగి స్థాయి భావాలను తెలుసుకున్నారు ముఖ్యంగా విద్యార్థుల ఫెయిర్ నోట్స్ ,ప్రాజెక్ట్ వర్క్, సిలబస్, డిజిస్టర్స్, టీచింగ్ డైరీలను క్షుణ్ణంగా పరిశీలించారు . దాతలు ఇచ్చిన వాటర్ బాటిల్స్ ను విద్యార్థినుల కు అందజేశారు.హాస్టల్లో ఉన్న సదుపాయాలను అడిగి తెలుసుకోగా డ్రైనేజీ సమస్య మరియు తరగతి గదుల కొరత ఉందని తెలపగా పరిష్కారం చేస్తామని తెలిపారు , అనంతరం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ పరిశీలించారు.ఆయన వెంట ఎస్ డి శైలజ, ఎంఈఓ శ్రావణ్ కుమార్ ,ఎస్ఓ లింగవ్వ తదితరు ఉన్నారు.

## 10 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత



వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం అక్కపెల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ చేసి ఉంచిన రేషన్ బియ్యాన్ని ఎల్లారెడ్డిపేట పోలీసులు సీజ్ చేశారు. ఈ ఘటనలో నర్రావుల కొమురయ్య అనే వ్యక్తి పట్టుబడ్డాడు. ఇతడు కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందినవాడు కాగా, ప్రస్తుతం అక్కపెల్లి గ్రామంలో నివసిస్తున్నాడు. వయస్సు సుమారు 30 సంవత్సరాలు కాగా, కులం గంగిరెద్దుల అని గుర్తించబడింది. విశ్వసనీయ సమాచారం మేరకు నిందితుడి గుడిసె పై పోలీసులు దాడి నిర్వహించారు. తనిఖీలో దాదాపు 10 క్వింటాళ్ల రేషన్ బియ్యం (ధర అంచనా రూ.10,000) అక్రమంగా నిల్వ చేసి ఉంచినట్లు గుర్తించి, వాటిని సీజ్ చేశారు. అనంతరం నిందితుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించి, సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్సై కె. రాహుల్ రెడ్డి తెలిపారు. అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.



## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

నాగార్జునసాగర్ ఆగస్టు 6 : అఖిలపక్షం ఆధ్వర్యంలో స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు బుధవారంహిల్ కాలని గ్రంథాలయంలో ఘనంగా వేడుకలను జరుపుకున్నారు ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ కొరకు అనునిత్యం పాటుబడిన వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు తెలంగాణ కొరకు అతని జీవితాన్ని త్యాగం చేశారని పలువురు వక్తలు కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ హీరేకార్ రమేష్ జి కాయితి.జానకి రెడ్డి కొమ్ము రాందాసు సభావత్తు చంద్రమౌళి నాయక్ జిటి రాజు ఎర్రబోయిన రాజు మూడవ లక్ష్మణ్ నాయక్ సల్లోజు శేఖరా చారి వల్లభుని మహేష్ గాజుల రాము తిరుపతమ్మ నాగార్జున తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

నాగార్జున సాగర్ ఆగస్టు 6 : నందికొండ మున్సిపల్ కార్యాలయంలో బుధవారము తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు,మున్సిపల్ సిబ్బందితో కలిసి కమిషనర్ గురులింగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఆచార్య జయశంకర్ 91వ జయంతి సందర్భంగా నందికొండ మున్సిపాలిటీ,కమిషనర్ జయశంకర్, చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు,ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా,ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన మహనీయులు ఆచార్య కొత్తపల్లి జయశంకర్,ఆయన ప్రజల కోసం నిరంతరం తపించిన మహోన్నత వ్యక్తి జయశంకర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో,మున్సిపల్ అధికారులు,యం మహేష్,కే సంధ్య,బాలాజీ,అర్చన, రవికుమార్,సైదా,శ్రీను,మల్లేష్,హరికాంత్, మల్లేష్, సురేష్,శ్రీనివాస్,కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం పాల్వంచ బస్టాండ్ మరమ్మత్తులు చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు.

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 6: జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పాల్వంచ బస్టాండ్ లు మరమ్మత్తులు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ప్రకటన విడుదల చేశారు. కొత్తగూడెం బస్టాండు శిథిలావస్థకు చేరి కూలిపోవడానికి సిద్ధంగా ఉందని తెలియజేశారు. జిల్లా కేంద్రం బస్ స్టాండ్ అభివృద్ధికి నోచుకోక ప్రయాణికులకు కూడా సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొత్తగూడెం బస్టాండ్ బిల్డింగు స్థానంలో కొత్త బిల్డింగు నిర్మించి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వర్షాకాలం వస్తే బస్టాండు వరి పంట పొలాలను మరిపించే విధంగా నీళ్లు ఆగుతాయని అన్నారు. గతంలో ఇదే బస్టాండ్లో అభివృద్ధి చేయాలనే డిమాండ్ చేస్తూ నాట్లు వేసి సిపిఎం నిరసన తెలియజేసిందని గుర్తు చేశారు. జిల్లా కేంద్రం అయినప్పటి నుండి బస్టాండ్ కి ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని ఆయన ఆరోపించారు. అలాగే పాల్వంచ బస్టాండ్ కూడా సౌకర్యాలు లేక వెలవెలబోతుందని అన్నారు. ప్రయాణికుల రద్దీ ఉన్నప్పటికీ అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో వైఫల్యం చెందుతున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వాలు స్పందించి పాల్వంచ కొత్తగూడెం బస్టాండ్ అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రయాణికులకు అనుగుణంగా బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అలాగే బస్టాండ్లలో కనీస మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఆగస్టు-06వాయిస్ టుడే: సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని బొంతకుంటపల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జూపల్లి తిరుమల్ రావు సహకారంతో బుధవారం స్థానిక గ్రామపంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో బాలింతలకు సీమంతంలో భాగంగా చీర, గాజులు, పసుపు, కుంకుమలతో పాటు పండ్లను అందజేశారు. అనంతరం తల్లిపాల విశిష్టతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ,తల్లి సౌభాగ్యాన్ని, పుట్టబోయే బిడ్డ దీర్ఘాయుష్షును కోరుతూ, కడుపులోని బిడ్డ ఆరోగ్యకరంగా ఎదగడానికి బాలింతలకు సీమంతం నిర్వహించామని తెలిపారు. అలాగే అమృతతుల్యమైన తల్లిపాలలో బిడ్డ ఎదుగుదలకు కావలసిన పోషకపదార్థాలు పుష్కలంగా ఉంటాయని, పుట్టిన గంటలోపు శిశువుకు తల్లి పాలు పట్టించడం వలన శరీర భాగాలు త్వరగా, దృఢంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. తల్లిపాలతో దీర్ఘకాల వ్యాధి నిరోధక శక్తిగా ఏర్పడి, మంచి టీకాలుగా పనిచేస్తుందని, అలాగే తల్లికి రొమ్ము క్యాన్సర్, మధుమేహం, అధిక రక్తపోటును నివారించి శరీర బరువును సమతుల్యంగా ఉంచుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, మూడు వందల ఇరవై జి జి.ఈ.టి. కో-ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రిలీఫ్ కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, పూసాల సాంబమూర్తి, తమ్మనవేణి సతీష్, ధీకొండ భూమేష్, కోడూరి వెంకటేశం, కన్న రమేష్ గౌడ్, అంగన్వాడి సూపర్వైజర్ స్వరూప రాణి, టీచర్ జూపల్లి శోభ, ఏఎన్ఎం భూలక్ష్మి, ఆశా కార్యకర్త కవిత, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వరి, కారోబార్ రమేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ లతోపాటు బాలింతలు తదితరులు పాల్గొన్నారు..